## సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్..

S.I. ప్రిపరేషన్ ప్లాన్ ఉద్యోగనామ సంవత్సరంలో వెలువడిన మరో నోటిఫికేషన్ S.I. నోటిఫికేషన్. ఎస్సై ఉద్యోగాలకు 2016 ఫిబ్రవరి 2న ప్రారంభమైన అప్లికేషన్ల ప్రక్రియ 2016 మార్చి 3న ముగుస్తుంది. తాజా నోటిఫికేషన్ ప్రకారం.. ఎస్సై నియామకం కోసం జరిగే ఫిజికల్ టెస్టులో 5 కి.మీ పరుగు పందెంను తొలగించారు. అటు రాత పరీక్షలో తెలంగాణ అంశాలు, సైకాలజీ టెస్టును అదనంగా చేర్చారు. S.I. ఉద్యోగం కోసం పోటీపడుతున్న అభ్యర్థులు ఈ కింది దశలను దాటగలిగితే వారి కల తప్పక నేరవేరుతుంది.

### మొదటి దశ- ప్రిలిమినరీ టెస్ట్

-ఏప్రిల్ 17న రాత పరీక్ష. మార్కులు 200. అర్థమెటిక్ 100, జనరల్ స్టడీస్ 100. - పరీక్షా సమయం 3 గంటలు.

### రెండో దశ- ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్ట్

-పురుష అభ్యర్థులు ఎత్తు 167.6 సెం.మీ. ఛాతీ 80 సెం.మీ. - మహిళా అభ్యర్థులు ఎత్తు 152.5 సెం.మీ.

-పురుష అభ్యర్థులకు విభాగం-Iలో 800 మీ. పరుగు. - విభాగం-IIలో 100 మీ పరుగు, లాంగ్ జంప్, హై జంప్, షాట్‌పుట్.

-మహిళా అభ్యర్థులకు విభాగం-Iలో 100 మీ. పరుగు. - విభాగం-IIలో లాంగ్ జంప్, షాట్‌పుట్.

### మూడో దశ - మెయిన్ టెస్ట్

-నాలుగు పేపర్లు. - పేపర్-I అర్థమెటిక్ అండ్ రీజనింగ్, 200 మార్కులు, పరీక్షా సమయం 3 గంటలు.

-పేపర్-II జనరల్ స్టడీస్, 200 మార్కులు, పరీక్షా సమయం 3 గంటలు.

-పేపర్-III జనరల్ ఇంగ్లిష్, 100 మార్కులు, పరీక్షా సమయం 3 గంటలు.

-పేపర్-IV తెలుగు, 100 మార్కులు, పరీక్షా సమయం 3 గంటలు.

-మొత్తం 200 మార్కులు, పరీక్షా సమయం 3 గంటలు.

-గమనిక

1. పేపర్-I, పేపర్-II ఆబ్జెక్టివ్ పద్ధతిలో ఉంటాయి.
2. పేపర్-III, పేపర్-IV డిస్క్రిప్టివ్ పద్ధతిలో ఉంటాయి.
3. పేపర్-I, పేపర్-II లో వచ్చే మార్కులను మాత్రమే అంతిమంగా పరిగణలోకి తీసుకుంటారు.
4. పేపర్-III, పేపర్-IVలో కేవలం అర్హత సాధిస్తే సరిపోతుంది.

### మెయిన్ టెస్ట్ సిలబస్ విశ్లేషణ

మెయిన్ టెస్ట్‌లో మొత్తం 4 పేపర్లుంటాయి. మొదటి రెండు పేపర్లలో అర్థమెటిక్, రీజనింగ్, జనరల్ స్టడీస్ (జనరల్

నాలెడ్జ్, భారతదేశ చరిత్ర, జాగ్రఫీ, రాజ్యాంగం, ఆర్థిక వ్యవస్థలు, తెలంగాణ ఉద్యమం, ఆవిర్భావం (1948-2014)) అంశాల నుంచి 400 మార్కులకు ప్రశ్నలు వస్తాయి. ఈ ప్రశ్నలన్నీ ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి. ఈ రెండు పేపర్లలో వచ్చే మొత్తం మార్కులనే అంతిమంగా ఉద్యోగ నియామకం కోసం పరిగణలోకి తీసుకుంటారు.

మూడో పేపర్ జనరల్ ఇంగ్లిష్. ఈ పేపర్లలో వ్యాసరూప ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. మొత్తం 100 మార్కుల పరీక్షను 3 గంటల్లో పూర్తిచేయాలి. ఈ పేపర్ ద్వారా ఇంగ్లిష్ భాషలో అభ్యర్థికిగల పరిజ్ఞానాన్ని పరీక్షిస్తారు. లెటర్ రైటింగ్, ఎస్సే రైటింగ్, ప్రిసైస్ రైటింగ్, అనువాదం, రిపోర్ట్ రైటింగ్ మొదలైన అంశాలపై ప్రశ్నలు వస్తాయి. ఈ పేపర్లో మంచి మార్కులు సాధించాలంటే గ్రామర్‌పై పట్టుసాధించి, పరీక్షలో రానున్న పై అంశాల వారీగా బాగా ప్రాక్టీస్ చేయాలి. ఇది కేవలం అర్హత పరీక్ష మాత్రమే.

**నాలుగో పపేర్ తెలుగు/ఉర్దూ**. ఈ పేపర్ కూడా కేవలం క్వాలిఫయింగ్ పేపర్ మాత్రమే. అర్హత మార్కులు సాధిస్తే సరిపోతుంది. ఈ పేపర్లో అభ్యర్థికి తెలుగు లేదా ఉర్దూ భాషపై ఎంతవరకు గ్రిప్ ఉందనే అంశాన్ని పరీక్షిస్తారు. మూడో పేపర్లో మాదిరిగానే లెటర్ రైటింగ్, ప్రిసైస్ రైటింగ్, ఎస్సే రైటింగ్, అనువాదం మొదలైన అంశాలపై ప్రశ్నలు వస్తాయి.3, 4 పేపర్లు కేవలం అర్హత పరీక్షలైనప్పటికీ వాటికి కూడా తగినంత ప్రాధాన్యతనిచ్చి ప్రిపేరవడం మంచిది. తెలుగు మీడియం విద్యార్థులు ఇంగ్లిష్‌పైన, ఇంగ్లిష్ మీడియం విద్యార్థులు తెలుగుపైన ప్రత్యేక శ్రద్ధపెట్టి చదవాలి.

**అర్థమెటిక్**

S.I ఉద్యోగ సాధనలో అర్థమెటిక్, టెస్ట్ ఆఫ్ రీజనింగ్ పాత్ర చాలా కీలకమైనది. ఈ సిలబస్‌పై అనేక ఊహాగానాలు జరిగినప్పటికీ మొత్తం మార్కుల్లో సగం మార్కులు కేటాయిస్తూ మళ్లీ ప్రథమ స్థానంలో ఉంచారు. మారిన పరీక్షా విధానంలో అర్థమెటిక్, రీజనింగ్‌పై రెండు దశల్లో పరీక్ష నిర్వహిస్తున్నారు. మొదట నిర్వహించే ప్రిలిమినరీ పరీక్షలో మొత్తం 200 మార్కులకుగాను 100 మార్కులు, తర్వాత నిర్వహించే మెయిన్ పరీక్షలో 200 మార్కులు కేటాయించడం ద్వారా ఈ విభాగానికి ప్రథమ ప్రాముఖ్యం ఇచ్చారు. ఐతే అర్థమెటిక్&రీజనింగ్‌లలో ఏ విభాగం నుంచి ఎన్ని మార్కులకు ప్రశ్నలు వస్తాయనే దానిపై వివరణ ఇవ్వలేదు. అందుకే అభ్యర్థులు రెండు విభాగాలకు సమ ప్రాధాన్యతనిస్తూ ప్రిపరేషన్ కొనసాగిస్తే అధిక ప్రయోజనం ఉంటుంది.

అర్థమెటిక్ విభాగం నుంచి సంఖ్యావ్యవస్థ, నిష్పత్తి అనుపాతం, భాగస్వామ్యం, శాతాలు, లాభనష్టాలు, కాలం-పని, పని-వేతనాలు, కాలం-దూరం, బారువడ్డీ-చక్రవడ్డీ, సగటు క్యాలండర్, గడియారాలు, క్షేత్ర గణితం మొదలైన టాపిక్స్ నుంచి ప్రశ్నలు వస్తాయి. అయితే కేవలం ఈ టాపిక్స్‌నే ప్రిపేర్ కావడంవల్ల కొన్ని మార్కులు కోల్పోయే చాన్సుంది. ఎందుకంటే గత ప్రశ్నపత్రాలను పరిశీలిస్తే క.సా.గు, గ.సా.భా, వయస్సులపైన, సూక్ష్మీకరణలు, పైపులు-తొట్టెలు వంటి అర్థమెటిక్ నుంచి ప్రశ్నలు వచ్చాయి. అదేవిధంగా బేసిక్ మ్యాథ్స్‌కు సంబంధించిన భిన్నాలు, వర్గమూలాలు-ఘనమూలాలు,

ఘాతాలు-ఘాతాంకాలు, ప్రస్తారాలు-సంయోగాలు, సంభావ్యత, రేఖాగణితం, వర్గసమీకరణాలు, సంవర్గమానాలు, త్రికోణమితి, మాత్రికలు మొదలైన టాపిక్స్ నుంచి కూడా ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. అందుకే సిలబస్‌లో ఉన్న అంశాలతోపాటు అదనంగా పైన పేర్కొన్న అంశాలను కూడా ప్రాక్టీస్ చేస్తే మంచి మార్కులు సాధించొచ్చు. ముఖ్యంగా సంఖ్యావవస్థ, సగటు, శాతాలు, లాభ, నష్టాలు, కాలం, పని, కాలం, దూరం, క్షేత్రగణితం నుంచి ప్రశ్నలు అధికంగా వస్తున్నాయి.

**సంఖ్యావ్యవస్థ :** ఈ టాపిక్స్ నుంచి వచ్చే అన్ని ప్రశ్నలకు సమాధానం గుర్తించాలంటే మిగతా అన్ని టాపిక్స్‌ల్లోని బేసిక్స్‌పై అవగాహన కలిగి ఉండాలి. సంఖ్యల వర్గీకరణలో ముఖ్యమైనది ప్రధాన సంఖ్యలు. ఈ సంఖ్యలపై కచ్చితంగా 1 నుంచి 2 మార్కులు వస్తాయి. సహజ, సరి, బేసి సంఖ్యల మొత్తం, సంఖ్యల విభాజ్యత నియమాలు, ఒకట్ల స్థానంలోని సంఖ్యలను కనుక్కోవడం మొదలైన వాటి నుంచి ప్రశ్నలు వస్తాయి.

**పీఈటీ/పీఎఫ్‌టీ**

-నేటి నుంచే ఉదయం, సాయంత్రం శారీరక సామర్థ్య పరీక్షకు సన్నద్ధం కావాలి

-ఎస్ఐ పరీక్షకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు సామూహికంగా ఈవెంట్స్ ప్రిపేర్ అయితే మంచిది.

-అవకాశం ఉంటే సీనియర్స్/ మంచి ట్రైనర్ పర్యవేక్షణలో శిక్షణ పొందాలి

-అభ్యర్థులు పౌష్టికాహారం, పండ్ల రసాలు తీసుకోవాలి

-ఈ సమయంలో అనారోగ్యం బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

-మట్టి రోడ్డుపై రన్నింగ్, కాలేజీ/ స్కూల్ గ్రౌండ్స్‌లో ఈవెంట్స్ ప్రాక్టీస్ చేయాలి

-రోజుకింత ప్రాక్టీస్ పెంచుతూ నెలరోజుల్లో పూర్తిస్థాయికి చేరుకోవాలి

-మహిళా అభ్యర్థులు కూడా ప్రత్యేకంగా ఈవెంట్స్‌కు ప్రిపేర్ కావాలి. పరీక్షల్లో విజయం ఎంత కీలకమో శారీరక పరీక్ష కూడా అంతే కీలకమన్న విషయం మరువరాదు

**గమనిక: 1.** ప్రిలిమినరీ టెస్ట్‌లో జనరల్ ఇంగ్లిష్ నుంచి ప్రశ్నలు రావు.

2. రాత పరీక్షలో ప్రతి పేపర్ నుంచి ఓసీ అభ్యర్థులు 40 శాతం, బీసీ అభ్యర్థులు 35 శాతం, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 30 శాతం మార్కులు కచ్చితంగా సాధించాలి.

3. ప్రిలిమినరీ టెస్ట్ సిలబస్‌లో తెలంగాణపై ప్రశ్నలుంటాయి. అందుకే తెలంగాణకు సంబంధించిన చరిత్ర (1948-2014), జాగ్రఫీ మొదలైన అంశాలను క్షుణ్ణంగా చదవాలి.

**ప్రిలిమినరీ టెస్ట్‌లో సిలబస్ విశ్లేషణ**

ఏప్రిల్ 17న జరిగే ప్రిలిమినరీ టెస్ట్‌లో మొత్తం 200 మార్కులకు ప్రశ్నలుంటాయి. అందులో 100 మార్కులను

అర్థమెటిక్&రీజనింగ్, 100 మార్కులను జనరల్ స్టడీస్‌కు కేటాయించారు. ఈ పరీక్షలో జనరల్ ఇంగ్లిష్ ఉండదు.

ఈ పరీక్ష కేవలం అర్హత పరీక్ష మాత్రమే. ఈ పరీక్షలో పాస్ మార్కులు సాధించినవారు రెండోదశకు అర్హత సాధిస్తారు.

200 మార్కులకుగాను ఓసీలు 80 మార్కులు, బీసీలు 70 మార్కులు, ఎస్సీ, ఎస్టీలు 60 మార్కులు సాధించాలి.

## రీజనింగ్ మెంటల్ ఎబిలిటీ

ఎస్సై జాబ్ సాధనలో మరొక కీలక అంశం రీజనింగ్. అర్థమెటిక్ సరిసమాన మార్కులు సాధించవచ్చు. ఈ విభాగం నుంచి ప్రిలిమినరీ పరీక్షలో 40-50 మార్కులు, మెయిన్స్‌లో 80-100 మార్కులు వచ్చే అవకాశం ఉంది.

PRB వారు విడుదల చేసిన సిలబస్ ప్రకారం వెర్బల్, నాన్ వెర్బల్, లాజికల్ రీజనింగ్ నుంచి కొన్ని టాపిక్స్ ఇచ్చారు. కానీ గత ప్రశ్నపత్రాలను పరిశీలించిన తరువాత మనకు సిలబస్‌లో వచ్చే టాపిక్స్‌ను కిందివిధంగా విభజించుకొని చదివితే ఎక్కువ మార్కులు పొందడానికి అవకాశం ఉంటుంది.

## వెర్బల్ సిలబస్ నాన్ వెర్బల్ రీజనింగ్ సిలబస్

(60 నుంచి 70 మా.) (5 నుంచి 10 మా.)

1) ఎ) సంఖ్యలు 1) శ్రేణులు

బి) భిన్న పరీక్ష 2) పోలిక పరీక్ష

సి) పోలిక పరీక్ష 3) భిన్న పరీక్ష

డి) గణిత ప్రక్రియ 4) ప్రతిబింబాలు

ఇ) నంబర్ రిపీట్ పరీక్ష 5) పేపర్ ఫోల్డింగ్

2) ఇంగ్లిష్ అక్షరమాల 6) అసంపూర్ణ బొమ్మ లను పూరించడం

ఎ) బేసిక్ ప్రశ్నలు

బి) శ్రేణులు

సి) భిన్న పరీక్ష లాజికల్ రీజనింగ్ సిలబస్

డి) పోలిక పరీక్ష 1) డేటా సఫిషియన్సీ

ఇ) కోడింగ్ డీ కోడింగ్ 2) ప్రకటనలు - తీర్మానాలు

3) పదాలు 3) ప్రకటనలు - ఊహలు

ఎ) పోలిక పరీక్ష 4) ప్రకటనలు - వాదనలు

బి) భిన్న పరీక్ష 5) ప్రాబ్లమ్ సాల్వింగ్ అనాలసిస్

4) దిశాత్మక పరీక్ష

5) రక్త సంబంధాలు

6) కంపారిజన్ పరీక్ష

7) పజిల్ పరీక్ష

8) వెన్ చిత్రాలు

9) ర్యాంకింగ్ పరీక్ష

10) సీటింగ్ అరెంజ్‌మెంట్ పరీక్ష

11) పాచికలు

12) మిస్సింగ్ నంబర్ పరీక్ష

13) ప్రతిబింబాలు

గత ప్రశ్నపత్రాలను పరిశీలిస్తే ఈ విభాగం నుంచి మెయిన్స్‌లో దాదాపు 80 నుంచి 100 ప్రశ్నలు వస్తున్నాయి. దీనిలో అగ్రభాగం వెర్బల్ రీజనింగ్ (దాదాపు 60 మార్కులు) నుంచి వస్తున్నాయి. ఈ విభాగంలో దాంతోపాటు లాజికల్ రీజనింగ్ కూడా కీలకమే. లాజికల్ రీజనింగ్ నుంచి వచ్చే 15 ప్రశ్నలు ఎంతో కీలకమైనవి. అభ్యర్థి ర్యాంక్ నిర్ధారణలో కీలకపాత్ర పోషిస్థాయి. దీనికి ప్రధాన కారణం ఈ విభాగం నుంచి వచ్చే అన్ని ప్రశ్నలకు ఎవరైతే సరైన సమాధానాలు గుర్తిస్తారో వారు రీజనింగ్ నుంచి వచ్చే అన్ని ప్రశ్నలకు సమాధానం గుర్తిస్తారు.

రీజనింగ్/మెంటల్ ఎబిలిటీ నుంచి వచ్చే ప్రశ్నలను విద్యార్థులు సులభంగా గుర్తించగలమని అనుకుంటారు. కానీ ఈ ప్రశ్నలకు సరైన ప్రాక్టీస్ లేకుంటే పరీక్షహాల్లో ఎక్కువ తప్పిదాలు చేయడానికి ఆస్కారం ఉంది. కావున ఒక క్రమపద్ధతిలో ఎక్కువ సార్లు ప్రాక్టీస్ చేస్తే తక్కువ తప్పిదాలు చేయడానికి ఆస్కారం ఉంది.

**రిఫరెన్స్ పుస్తకాలు :** 1) గోల్కొండ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోలీస్ వారి ప్రామాణికమైన రీజనింగ్ పుస్తకం. 2) ఆర్ఎస్ అగర్వాల్ వెర్బల్ నాన్‌వెర్బల్ పుస్తకం.

భారతదేశ చరిత్ర, తెలంగాణ ఉద్యమం - రాష్ట్రావిర్భావం

ఎస్ఐ పరీక్షా సిలబస్‌లో జనరల్ స్టడీస్ విభాగంలో భారతదేశ చరిత్రను ఒక అంశంగా చేర్చారు. ముఖ్యంగా సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ చరిత్రతోపాటు స్వాతంత్ర్యోద్యమానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఉద్యోగార్థులు భారత దేశ చరిత్రను చదివేటప్పుడు రాజ్యాలు, రాజులు, వారి బిరుదులు, యుద్ధాల గురించే కాకుండా ఆయా కాలాల్లో దేశంలో రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక, సామాజిక పరిస్థితులు ఎలా ఉండేవన్న అంశాలను ప్రధానంగా అధ్యయనం చేయాలి. భారత స్వాతంత్ర్యోద్యమంపై సమగ్ర పట్టు సాధించటం అవసరం.

## తెలంగాణ ఉద్యమం.. రాష్ట్రావిర్భావం

-గ్రూప్-2 సిలబస్‌లో 4వ పేపర్‌లో చేర్చిన తెలంగాణ ఉద్యమం-రాష్ట్రావిర్భావం అంశాన్ని ఎస్‌ఐ పరీక్ష ప్రిలిమ్స్ జీఎస్ పేపర్‌లో పార్-బీలో ఆరో అంశంగా, మెయిన్స్ పేపర్-2లో ఏడో అంశంగా చేర్చారు.

## తెలంగాణ భావన (1948-1970)

-హైదరాబాద్ సంస్థానంలో తెలంగాణ విలక్షణ సంస్కృతి, తెలంగాణ భౌగోళిక, సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక లక్షణాలను లోతుగా అధ్యయనం చేయడంతో పాటు తెలంగాణ ప్రజలు, కులాలు, తెగలు, మతాలు, కళలు, నైపుణ్యాలు, భాషలు, మాండలికాలు, జాతరలు, పండుగల గురించి చదవాలి.

-హైదరాబాద్ సంస్థానంలో పరిపాలన, ఆర్థిక, రెవెన్యూ, కరెన్సీ, న్యాయ, విద్యారంగాల్లో సాలార్‌జంగ్ చేపట్టిన సంస్కరణలను అధ్యయనం చేయాలి.

-ముల్కీ-నాన్‌ముల్కీ అంశాలను అధ్యయనం చేయా లి. 1919 నిజాం ఫర్మానా, నిర్వచనం, నిజాంలీగ్, 1948లో హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనం, మిలిటరీ పాలన, ముల్కీ నిబంధనల ఉల్లంఘన-అనంతర పర్యవసానాలను చదవాలి.

## 1956- ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావం

-పెద్ద మనుషుల ఒప్పందం-దాని ప్రధానాంశాలు, సిఫారసులు, తెలంగాణ ప్రాంతీయ కమిటీ ఏర్పాటు, విధులు, పనితీరు, తెలంగాణ రక్షణలు, ఉల్లంఘనలు, కోస్తాంధ్ర నుంచి తెలంగాణకు వలసలు, దాని పర్యవసానాలు, 1970 తర్వాత వ్యవసాయం, నీటి పారుదల, విద్యుత్, విద్య, వైద్యం-ఆరోగ్యం, ఉద్యోగాలు మొదలైన రంగాల్లో తెలంగాణ అభివృద్ధి. తెలంగాణలో వివిధ రంగాల్లో సంభవించిన పరిణామాలు మొదలైనవి చదవాలి.

-ఉద్యోగాలు, సర్వీస్ రూల్స్ ఉల్లంఘన: తెలంగాణ పోరాట మూలాలు, కొత్తగూడెం ఇతర ప్రాంతాల్లో నిరసనలు, 1969లో ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం, మేధావులు, విద్యార్థులు, ఉద్యోగుల పాత్ర, మొదలైన అంశాలను చదవాలి. తెలంగాణ ఉద్యమంలో చోటుచేసుకున్న పరిణామాలు, నాయకుల పాత్ర, కేంద్రం ప్రకటించిన పథకాల గురించి చదవాలి.

## సమీకరణ దశ

-ముల్కీ నిబంధనలపై కోర్టు తీర్పులు, జై ఆంధ్ర ఉద్యమం- దాని పర్యవసానాలు, ఆరు సూత్రాల పథకం (1973)లోని అంశాలు, ఆర్టికల్ 371-డి, రాష్ట్రపతి ఉత్తర్వులు, జైభారత్ రెడ్డి కమిటీ (1975 ఆఫీసర్స్) నివేదిక, జీఓ 610- ఉల్లంఘనలు, తెలంగాణ ఉద్యోగుల ప్రతిస్పందన, వినతులు మొదలైన అంశాలు

-ప్రాంతీయ పార్టీల పుట్టుక-ప్రభావం, తెలుగుజాతి భావన పేరుతో తెలంగాణ అస్థిత్వాన్ని అణచివేసే కుట్రలు, ఆధిపత్య సంస్కృతి, దాని ప్రభావాలు, కార్పొరేట్ విద్య మొదలైనవి చదవాలి.

## రాష్ట్రావిర్భావం దిశగా (1991-2014)

-తెలంగాణపై వివక్షకు వ్యతిరేకంగా ప్రజల్లో వచ్చిన చైతన్యం, మేధావుల స్పందనలు, పౌర సంఘాల ఆవిర్భావం, తెలంగాణ అంశాన్ని లేవనెత్తడం.

-2001లో తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు, రాజకీయ పునరేకీకరణ, ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆమరణ నిరాహారదీక్ష, రాజకీయ ఐక్యకార్యాచరణ కమిటీ ఏర్పాటు వంటి అంశాలను అధ్యయనం చేయాలి.

-రాజకీయ పార్టీల పాత్ర: టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, లెఫ్ట్ పార్టీలు, టీడీపీ, ఎంఐఎం, తెలంగాణ ప్రజాఫ్రంట్, ఆయా పార్టీలు అవలంభించిన విధానాలు, రాష్ట్రంకోసం జరిగిన ఆత్మహత్యలు-రాజకీయ పార్టీలపై వాటి ప్రభావం, మొదలైన అంశాలను చదవాలి.

## పార్లమెంటరీ ప్రక్రియ

-తెలంగాణ అంశంపై యూపీఏ ప్రభుత్వ విధానం, అఖిలపక్ష సమావేశం, ఆంటోనీ కమిటీ ఏర్పాటు, తెలంగాణ ఏర్పాటు అంశంపై కేంద్ర హోంమంత్రి ప్రకటనలు, శ్రీకృష్ణ కమిటీ ఏర్పాటు-దాని సిఫారసులు, రాష్ట్రంలో తొలి ప్రభుత్వం ఏర్పాటు అంశాలను అధ్యయనం చేయాలి.

## జీకే, కరంట్ అఫైర్స్

అభ్యర్థి విజయావకాశాలను ప్రభావితం చేసే ప్రధాన అంశం జీకే, కరంట్ అఫైర్స్. గత పరీక్షల్లో జీకే, కరంట్ అఫైర్స్ నుంచి 30-40 ప్రశ్నలు నేరుగా వచ్చేవి. కానీ మారుతున్న పరీక్షా సరళిలో కరంట్ అఫైర్స్ ఆధారిత ప్రశ్నలు అడుగుతున్నారు. ఎస్ఐ సిలబస్ (2016)లో జాతీయ, అంతర్జాతీయ, వర్తమాన సంఘటనలుగా కరంట్ అఫైర్స్ కనిపిస్తోంది.

## అంతర్జాతీయ సంఘటనలు

ఈ విభాగంలో ప్రధానంగా ముఖ్యదేశాల రాజధానులు, కరెన్సీ, పార్లమెంట్, అధ్యక్షుడు/ప్రధాని, ముఖ్యపట్టణాల వంటి అంశాలపై ప్రశ్నలు నేరుగా వస్తాయి. ఇటీవల వివిధ దేశాలతో భారత్ దౌత్య సంబంధాలపై ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది.

## జాతీయ సంఘటనలు

ఇటీవల జాతీయ స్థాయి సంఘటనలు-సమావేశాలు, వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న మార్పులు, వాటిపై కేంద్ర ప్రభావం వంటి అంశాలపై దృష్టిసారించాలి. ముఖ్యంగా 2014, మే 26న నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత జరిగిన మార్పులపై అభ్యర్థి దృష్టిసారించాలి.

## తెలంగాణ అంశాలు

తెలంగాణ ఉద్యమ (తొలి, మలి) సంఘటనలు, తెలంగాణ ప్రాంతా విశిష్టత, రాష్ట్ర చిహ్నాలు-గేయం, గ్రామీణ సంస్కృతి ప్రతిబింబించే అంశాలపై అభ్యర్థికి అవగాహన తప్పనిసరి.

## దృష్టి సారించాల్సిన ఇతర అంశాలు

కేంద్ర- రాష్ట్ర పథకాలు, ముఖ్యమైన తేదీలు, పుస్తకాలు-రచయితలు, అవార్డులు, క్రీడలు, ఆపరేషన్లు, అత్యున్నత అంశాలు-వ్యక్తులు, ముఖ్యవ్యక్తుల మరణాలు, నియామకాలు, మంత్రివర్గం, వార్తల్లో వ్యక్తులపై ప్రశ్నలు నేరుగా వస్తాయి.

## జనరల్ సైన్స్

జనరల్ సైన్స్, సెన్స్ అండ్ టెక్నాలజీపై ప్రతి పోటీ పరీక్షలో ప్రశ్నలుంటాయి. యూపీఎస్సీ, టీఎస్‌పీఎస్సీకి చెందిన అన్ని రకాల పరీక్షల్లో ఈ విభాగానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఎస్ఐ పరీక్షల్లో కూడా దీనికి అధిక ప్రాధాన్యం ఉంది. జనరల్ సైన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ నుంచి 25-40 వరకు ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది.

-మొదటగా జీవశాస్త్రాన్ని పరిశీలిస్తే జీవశాస్త్రంలో మానవ శరీర ధర్మశాస్త్రం, వ్యాధిశాస్త్రం (సూక్ష్మజీవులు), జంతు ప్రపంచం, వృక్ష ప్రపంచం, కణశాస్త్రం, జన్యుశాస్త్రం, జీవ పరిణామం, ఆవరణ శాస్త్రం, జీవ వైవిధ్యం, జీవశాస్త్రంలో ఆధునిక ధోరణులు మొదలైన టాపిక్స్ ఉంటాయి. గత ప్రశ్నపత్రాలను పరిశీలించినట్లయితే ఒక పాఠంలో ఏఏ అంశాలపై ఎక్కువగా ప్రశ్నలు అడుగుతున్నారు అనే కోణంలో ఆలోచించి సాధన చేయాలి. మానవ శరీర ధర్మశాస్త్రంలో ఆస్థిపంజర, కండరవ్యవస్థ, జీర్ణవ్యవస్థ, శ్వాసవ్యవస్థ, రక్తప్రసరణ వ్యవస్థ, విసర్జక వ్యవస్థ, అంతఃస్రావకవ్యవస్థ, నాడీవ్యవస్థ, ప్రత్యుత్పత్తి వ్యవస్థ, జ్ఞానేంద్రియాలు అనే అంశాలు ఉంటాయి.

-సూక్ష్మజీవులు-వ్యాధిశాస్త్రం అనే అంశాల నుంచి తరచుగా ప్రశ్నలు వస్తుంటాయి. మనం - మనచుట్టూ పరిసరాల పరిశుభ్రత - వ్యాధులు అనే అంశాన్ని ఆధారం చేసుకొని ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది.

-జీవశాస్త్రంలో మరో ముఖ్యమైన చాప్టర్ వృక్షప్రపంచం. ఇందులో వృక్ష శరీర ధర్మశాస్త్రంలో కిరణజన్య సంయోగ క్రియ, భాష్పోత్సేకం, విసరణ, ద్రవాభిసరణ, బిందుస్రావం, నిపానం, వృద్ధి నియంత్రకాలు, మొక్కల ఆర్థిక ప్రాముఖ్యత వంటి అంశాలుంటాయి. బాహ్యస్వరూప శాస్త్రంలో వేరు కాండం, పత్రం, పుష్పం, ఫలం మొదలైన అంశాలు ఉంటాయి. మనం-మన పరిసరాలు, జీవులపై పరిసరాల ప్రభావం, కాలుష్యం, జీవ వైవిధ్యం వంటి అంశాలను పరిగణలోకి తీసుకోవాలి. ఈ విభాగం నుంచి ప్రశ్నలు పరిధి తక్కువగా ఉన్నా ప్రాధాన్యత గల అంశం.

-జనరల్ సైన్స్‌లో మరొక ముఖ్యమైన విభాగం భౌతికశాస్త్రంలో ముఖ్యాంశాలైన కాంతి, ధ్వని, కొలతలు-ప్రమాణాలు, యాంత్రికశాస్త్రం, విద్యుత్, అయస్కాంతత్వం, ఆధునిక భౌతికశాస్త్రం ఉన్నాయి. ఇందులో ధ్వని, కాంతి, కొలతలు-

ప్రమాణాలు అనే అంశాల నుంచి ఎక్కువగా ప్రశ్నలు అడుగుతున్నారు. కాంతి పాఠ్యాంశం నుంచి ఎక్కువగా కాంతి ధర్మాలు, దర్పణాలు, కటకాలు వంటివాటిపై 5 ప్రశ్నలుంటున్నాయి.

-పౌనఃపున్యం ఆధారంగా ధ్వనులు-రకాలు, ధ్వని లక్షణాలు, అయస్కాంతత్వం, విద్యుత్ వంటి అంశాలు క్షుణ్ణంగా చదవాలి.

-ఇక **రసాయనశాస్త్రం** అంశానికొస్తే ముఖ్యమైన అంశాలు పరమాణు నిర్మాణం, రసాయనశాస్త్రం - సంయోజన బంధాలు, మూలకాల వర్గీకరణ, వాయుస్థితి, ఆమ్లాలు-క్షారాలు, లోహశాస్త్రం, పరిశ్రమలు, వ్యవసాయ సంబంధ రసాయనశాస్త్రం మొదలైన అంశాలను అధ్యయనం చేయాలి. ఈ పాఠ్యాంశాలను నిత్యజీవితంలో రసాయనాలు, లోహాలు వాటి ఉపయోగాలు, పారిశ్రామిక ఉపయోగాలు అనే కోణంలో అభ్యసించాలి. రసాయనశాస్త్రంలో సమీకరణాలు, ప్రయోగాలు వంటి ప్రశ్నలను అడగటానికి అవకాశం లేదు. కావున ఏం చదవాలో, ఏం చదవకూడదో తెలియాలి.

-సైన్స్ అండ్ టెక్నాలజీలో ముఖ్యంగా అణుశక్తి, అంతరిక్ష విజ్ఞానం, క్షిపణులు, కంప్యూటర్, సమాచార సాంకేతిక రంగం, నానోటెక్నాలజీ, ఇంధన వనరులు, కాలుష్యం మొదలైన అంశాలుంటాయి. ప్రస్తుత కాలంలో వీటి ప్రాధాన్యం పెరిగింది. వీటి నుంచి అన్ని పోటీ పరీక్షల్లో ప్రశ్నలు వస్తున్నాయి.

## పాలిటీ

ఎస్ఐ పరీక్షకు సంబంధించి పాలిటీ విభాగంలో గత ప్రశ్నపత్రాలను పరిశీలిస్తే 25 - 30 ప్రశ్నలు వచ్చాయి. ప్రస్తుతం కేవలం రెండునెలల వ్యవధి మాత్రమే ఉంది. ఈ సమయంలో గరిష్ఠంగా లబ్ధిపొందడానికి ప్రణాళికాబద్ధమైన వ్యూహాన్ని రూపొందించుకోవాలి. విభాగాల వారీగా పరిశీలిస్తే...

### రాజ్యాంగం పరిణామక్రమం

దీనిలో భారత రాజ్యాంగాభివృద్ధికి దోహదం చేసిన బ్రిటీష్ కాలం నాటి చట్టాలు అంటే 1773 రెగ్యులేటింగ్ చట్టం, 1793, 1813, 1833, 1853 చార్టర్ చట్టాలు, 1861, 1892 భారతీయ మండలాల చట్టాలు, 1909 మింటో మార్లే సంస్కరణల చట్టం, 1919 మాంటెంగ్ ఛేమ్స్‌ఫర్డ్ సంస్కరణల చట్టం, 1935 భారత ప్రభుత్వ చట్టం, 1947 భారత స్వాతంత్ర్య చట్టం మొదలైనవి. వీటిని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి.

### రాజ్యాంగం చరిత్ర రచన- ముఖ్య లక్షణాలు

దీనిలో ప్రధానంగా రాజ్యాంగ పరిషత్తు ఆవిర్భావం, రాజ్యాంగ పరిషత్తు సమావేశాలు - సంబంధించిన తేదీలు, రాజ్యాంగ పరిషత్తు, కమిటీలు - ఛైర్మన్లు, తీర్మానాలు, రాజ్యాంగ ఆధారాలు అంటే రాజ్యాంగ వేత్తలు రాజ్యాంగ రూపకల్పనలో ఇతర

దేశాల రాజ్యాంగాల నుంచి తీసుకొన్న అంశాలు. వీటిలో ముఖ్యంగా వాస్తవాధారిత ప్రశ్నలు నేరుగా వచ్చే అవకాశం ఉంది.

ప్రాథమిక హక్కులు,ప్రాథమిక విధులు: దీనిలో ప్రధానంగా ప్రాథమిక హక్కులు, ఆదేశసూత్రాలకు సంబంధించిన ముఖ్యమైన ఆర్టికల్స్, భాగాలు, సుప్రీంకోర్టు తీర్పులు, ప్రముఖుల వ్యాఖ్యానాలపై దృష్టి సారించాలి.

కేంద్ర ప్రభుత్వం: కేంద్ర కార్యనిర్వాహక శాఖలో భాగంగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, అటార్నీ జనరల్-అర్హతలు, పదకోశాలు, అధికారాలు, జీతభత్యాలు, విధులు వంటి అంశాలపై ప్రశ్నలు నేరుగా వచ్చే అవకాశం ఉంది.

శాసనవ్యవస్థలు: దీనిలో లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ, మండలి మొదలైనవి. ఎన్నికవ్వడానికి కావల్సిన అర్హతలు, వారి పదవీకాలం, ఆధికారాలు, విధులు, బాధ్యతలు, ప్రవేశపెట్టే బిల్లులు, సమావేశ కాలాలు, పార్లమెంటరీ కమిటీలు, తీర్మానాలు, పదజాలం వంటి అంశాలు ముఖ్యమైనవి.

**భారత న్యాయవ్యవస్థ:** సుప్రీంకోర్టు, హైకోర్టుల నిర్మాణం, నియామకాలు, అధికార విధులు, తాజా పరిణామాలు అంటే లోక్‌పాల్, లోకాయుక్త, జనలోక్‌పాల్, గ్రీన్ ట్రిబ్యునల్, జాతీయ న్యాయ నియామాకాల సంఘం రద్దుచేసి తిరిగి కొలీజియం వ్యవస్థను తీసుకురావడం వంటి అంశాలపై ప్రధానంగా దృష్టి సారించాలి.

**భారత సమాఖ్య వ్యవస్థ, కేంద్ర, రాష్ట్ర సంబంధాలు:** ఇందులో కేంద్ర, రాష్ట్ర సంబంధాల కోసం నియమించిన కమిటీలు, వాటి సిఫారసులు పరీక్షల కోణంలో ముఖ్యమైనవి.

**స్వపరిపాలన సంస్థలు:** దీనిలో 73, 74 రాజ్యాంగ సవరణలపై అవగాహన తప్పనిసరి.

**రాజ్యాంగ సంస్థలు**

అటార్నీ జనరల్, కాగ్, ఎన్నికల సంఘం, అడ్వకేట్ జనరల్, యూపీఎస్సీ, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్, జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్, ఎస్టీ కమిషన్, ఆర్థిక సంఘం ఇలా వీటికి సంబంధించిన ప్రశ్నలు తప్పనిసరిగా అడిగే అవకాశం ఉంది.

**సమకాలీన అంశాలు**

ప్రతి సమకాలీన రాజకీయ పరిణామం రాజ్యాంగంపై ప్రభావాన్ని చూపిస్తుంది. కాబట్టి సమకాలీన అంశాలపై అభ్యర్థులు దృష్టి సారించాలి.

**జాగ్రఫీ**

-ఎస్ఐ పరీక్షలోని జనరల్ స్టడీస్‌లో జాగ్రఫీకి కూడా ప్రాధాన్యం ఉంటుంది. ఇంతకుముందు జరిగిన ఎస్ఐ పరీక్షలను గమనిస్తే జాగ్రఫీలో 30 నుంచి 35 ప్రశ్నలు రావడానికి అవకాశం ఉంది. ఈ ఏడాది జరగబోయే పరీక్షల్లో తెలంగాణ

జాగ్రఫీ నుంచి కూడా ప్రశ్నలు అడగవచ్చు. తెలంగాణ జాగ్రఫీని ఇండియన్ జాగ్రఫీతో అనుసంధానం చేసి చదివితే ఎక్కువ మార్కులు పొందవచ్చు.

-జాగ్రఫీలోని కొన్ని ముఖ్యమైన పాఠ్యాంశాలు : భారతదేశపు ఉనికి-విస్తరణ, నైసర్గిక స్వరూపం, నదీవ్యవస్థ, శీతోష్ణస్థితి, అడవులు, మృత్తికలు, వ్యవసాయం, ఖనిజాలు, పరిశ్రమలు, రవాణా సౌకర్యాలు, జనాభా లెక్కలు.

-మొత్తం జాగ్రఫీ సిలబస్‌లో 10-12 ప్రశ్నలు మొదటి మూడు పాఠ్యాంశాల (ఉనికి, విస్తరణ, నైసర్గిక స్వరూపం, నదీవ్యవస్థ) నుంచి వస్తున్నాయి. మొదటి మూడు పాఠ్యాంశాలను అట్లాస్‌తో కలిపి చదివితే బాగా అర్థమవుతుంది.

-భారతదేశం ఉనికి, విస్తరణలో రాష్ట్రాలు, వాటి రాజధానులు, కర్కటరేఖ (పయనించే రాష్ట్రాలు, ఈ రేఖను దాటి ప్రవహించే నదులు, దగ్గరగ.

Timesoftelangana.in